నత్తనడకన జీపీ భవనాల నిర్మాణం

- మండలంలో 13 గ్రామాలకు నిధులు మంజూరు
- ఉపాధిహామీ పథకం కింద ఒక్కో భవనానికి రూ.20లక్షలు


నిర్మాణంలో గర్రెపల్లి పంచాయతీ భవనం

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు లేక పాలన కుంటుపడుతోంది. కొన్ని చోట్ల అద్దె భవనాల్లో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన గదుల్లో పంచాయతీ సేవలు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. కానీ నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతుండగా.. కొన్ని చోట్ల భవన నిర్మాణం ప్రారంభించలేదు. ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద గ్రామపంచాయతీ భవనాలు నిర్మించాలని, దానికి ఒక్కో భవనం కోసం రూ.20లక్షలు కేటాయిస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. దీంతో సుల్తానాబాద్ మండలంలోని 27 గ్రామాలకు గాను 12 గ్రామాల్లో పక్కా జీపీ భవనాల కోసం నిధులు మంజూరయ్యాయి.

ఒక్కో భవనానికి రూ.20లక్షలు..

సుల్తానాబాద్ మండలంలోని 13 గ్రామాలకు నూతన జీపీ భవనాలు నిర్మించేందుకు ఒక్కో భవనానికి రూ.20లక్షల నిధులు కేటాయించారు. నిధులు కేటాయించిన గ్రామాల్లో అల్లీపూర్, భూపతిపూర్, చిన్నబొంకూర్, దుబ్బపల్లి, గర్రెపల్లి, కందునూరిపల్లె, కాట్నపల్లి, రేగడిమద్దికుంట, సుద్దాల, దేవునిపల్లి, నారాయణారావుపల్లి, రామునిపల్లి, నర్సయ్యపల్లి గ్రామాలున్నాయి.

నిర్మాణంలో ఏడు జీపీ భవనాలు..

మండలంలో 13గ్రామాల పక్కా భవనాల కోసం నిధులు కేటాయించగా అల్లీపూర్, గర్రెపల్లి, నర్సయ్యపల్లి, కందునూరిపల్లె, కాట్నపల్లి, సుద్దాల, రామునిపల్లిలోనే పనులు ప్రారంభించగా నత్తనడకన కొనసాగుతున్నాయి. అలాగే నారాయణరావుపల్లి, దేవునిపల్లి, రేగడిమద్దికుంట, భూపతిపూర్, చిన్నబొంకూర్, దుబ్బపల్లి గ్రామాల్లో భవనాల నిర్మాణం చేపట్టలేదు.

త్వరగా పూర్తి చేసేలా చర్యలు



ఉపాధిహామీ ద్వారా మంజూరైన నిధులతో పాలన సౌలభ్యం కోసం విశాలంగా ఉండేలా భవనాల నిర్మాణం చేపట్టారు. అవి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

– శశికళ, ఎంపీడీవో, సుల్తానాబాద్

పురోగతిలో ఉన్నాయి



మండలంలో 13 నూతన పంచాయతీ భవనాలకు గాను 7 గ్రామాల్లో భవనాల నిర్మాణం పురోగతిలో ఉన్నాయి. మిగతా ఆరు గ్రామాల్లో పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారు.

– సతీశ్, పంచాయతీరాజ్ ఏఈ

ప్రజలకు అందుబాటులో ఉంటా

- ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉండి తన వద్దకు వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బిరుదు సమత, మాజీ సర్పంచులు అంతటి అన్నయ్యగౌడ్, పుష్పలత ప్రత్యేకంగా ఆహ్వానించి బుధవారం సన్మానం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలు కుల సంఘాల ప్రతినిధులు కోరారు. ప్రభుత్వం ఏర్పడి కొద్దిరోజులే అవుతున్నందున ప్రభుత్వం దృష్టికి ప్రతి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, బుర్ర చిన్న శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిరావు, మాజీ జెడ్పీటీసీ సారయ్యగౌడ్, శివాలయం కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, నాయకులు ప్రకాష్‌రావు, గరిగె శ్రీనివాస్, అమీరుద్దీన్, రాజయ్య, రాజు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేతో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు

ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యే విజయరమణారావును టీఎన్జీవో పాత తాలూకా చైర్మన్ పిస్క సత్యనారాయణ, కార్యదర్శి శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండం వెంకట రాజిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీఎన్జీవో అసోసియేషన్‌కి పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు.

అర్చకుల సమస్య పరిష్కారానికి కృషి

ఎలిగేడు: మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యే విజయరమణారావు నివాసంలో బుధవారం దూప, దీప నైవేద్య అర్చకులు ఆశీర్వదించి, ఘనంగా సన్మానించారు. అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు.


ఎలిగేడు: వినతిపత్రం ఇస్తున్న అర్చకులు

కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, దూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిట్టూరి సతీశ్‌శర్మ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నవీన్‌శర్మ కాండూరి వాసు, పర్వతగిరి గురుమూర్తి, కాండూరి దామోదారచార్యులు, శిరంగం వెంకటాచారి, వెంకటేశ్వరశర్మ, భాస్కరశర్మ, సంతోష్‌శర్మ, రమేశ్ శర్మ, రాజుశర్మ, మహేశ్ శర్మ పాల్గొన్నారు. ధూళికట్టకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. ఎలిగేడుకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సింగిల్‌విండో డైరెక్టర్ పోల్సాని పుల్లారావు, బాలసాని పర్శరాములుగౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటిపల్లి సతీశ్‌బాబు, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి


ఎలిగేడు: విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న అధికారులు

ఎలిగేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం దేవేందర్‌రావు తదితరులు ఉన్నారు.


కమాన్‌పూర్: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి

మధ్యాహ్న భోజనం తనిఖీ

కమాన్‌పూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి రహుఫ్‌ఖాన్ తనిఖీ చేశారు. గుండారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం అల్పాహారంతో పాటు భోజనం పెట్టాలని ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్‌కుమార్, సర్పంచ్ ఆకుల ఓదెలు, ఎంపీవో శేషయ్యసూరి, పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఉన్నారు.

చెన్నూర్ ఎమ్మెల్యేను కలిసిన 'ఖని' నాయకులు


మొక్క అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని బుధవారం బీగెస్ట్‌హౌస్ సమీపంలో కలిసి అభినందనలు తెలిపారు. మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పెంచాల తిరుపతి, దీటి బాలరాజ్, జనగామ శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌రావు, ఉల్లంగుల రమేశ్ తదితరులు ఉన్నారు.

ఎస్సైగా పదోన్నతి


చక్రపాణిని అభినందిస్తున్న ఎస్సై బి.జీవన్

జ్యోతినగర్: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చక్రపాణి ఎస్సైగా పదోన్నతి పొందారు. బుధవారం ఎన్టీపీసీ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై బి.జీవన్ ఎస్సైగా పదోన్నతి పొందిన చక్రపాణిని సన్మానించారు.



కంకర పోశారు.. తారు మరిచారు

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామ శివారులో ప్రధాన రహదారి కంకర తేలడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొలనూర్ నుంచి కాల్వశ్రీరాంపూర్ వెళ్లే రహదారిలో తారు రోడ్డు చెడిపోవడంతో సంబంధిత శాఖాధికారులు కంకర పోసి వదిలేశారు. చాలా జులు గడస్తున్నప్పటికీ తారు వేయకపోవడంతో దుమ్ము ధూళి లేవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ప్రయాణికులు దుమ్ము లేవడంతో ఎలర్జీ, దగ్గు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డుపై తారు వేయాలని ఓదెల మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం


ఆలయంలో కల్యాణం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఆలయ ప్రధాన అర్చకులు రాపల్లి మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫెర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కర్నె అశోక్‌శర్మ రుద్రాభిషేకం, అన్నపూజ నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

క్లుప్తంగా

ప్రమాదబీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎలిగేడు: ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన సంపత్ అనే రైతు గత జనవరిలో పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. విద్యుత్‌శాఖ ద్వారా రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కు మంజూరైంది. కాగా బుధవారం ఎలిగేడు మండలం శివపల్లిలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహంలో మృతుడి భార్య స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ మధుకర్, ఏఈ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి, శివాలయం, సాంబశివాలయం వద్ద ఉన్న తులసి చెట్టుకు పోలి పాడ్యమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. తులసి కోట వద్ద ఆవు నెయ్యితో దీపాలు వెలిగించారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. పూజల అనంతరం పూజారులు రమేశ్, మహేశ్ తీర్థప్రసాదాలు అందజేశారు. శివాలయం కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఓదెల: మండలంలోని కొలనూర్, నాంసానిపల్లె, కొమిర గ్రామాల్లో ఉపాధి పనులను ఎంపీడీవో జి.సత్తయ్య బుధవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా చెత్తచెదారం తొలగించడం, మొక్కలకు పాదులు ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్ జనార్దన్, ఫీల్డ్ అసిస్టెంట్లు మిట్టపల్లి సుధాకర్, పల్లె మధు పాల్గొన్నారు.

మంచినీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

సుల్తానాబాద్: పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యానికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు బుధవారం మండలంలోని గట్టెపల్లి మానేరులో ఉన్న మంచినీటి బావిని, పైపులైన్‌ను పరిశీలించారు. పట్టణ పరిధిలో ఉన్న పలు కాలనీలకు ఈ బావి నుంచే నీటిని సరఫరా చేస్తారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి వేడుకలు


వాగులో దీపం వదులుతున్న భక్తురాలు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బుధవారం పోలిపాడ్యమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అరటి మొదల్లు ప్రమిదలుగా చేసి, అరటి నారను వత్తులుగా తయారు చేసి వాటిని నేతిలో తడిపి దీపాలు వెలిగించి నదిలో వదిలారు.

తోపుడు బండ్లు అందజేత

ధర్మారం: మండలంలోని కటికెనపల్లికి చెందిన సాగర్ల లచ్చవ్వ, కటుకం లచ్చవ్వకు బుధవారం కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి స్మారకార్థం కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ బండ్లను అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచు రామడుగు గంగారెడ్డి, నాయకులు రేండ్ల నరేశ్, పొన్నం కృష్ణ, బోనగిరి శ్రీనివాస్, ఉయ్యాల మల్లేశం, బల్ల రమేశ్, బోనగిరి అజయ్, అనపురం సందీప్, చేపూరి లచ్చయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సత్కరించిన రైస్‌మిల్లర్లు

పెద్దపల్లిరూరల్: జిల్లా రా రైస్ మిల్లర్ల సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే విజయరమణారావును కలిసి అభినందనలు తెలిపారు. సంఘం నాయకులు రాజేందర్, కృష్ణమూర్తి, రాజేశం, లింగారావు తదితరులు ఉన్నారు. అలాగే వ్యాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ సత్కరించారు. నాయకులు తిరుపతి, మస్రత్, ఆరిఫ్, జహీర్, స్వామి, సత్యం, రమేశ్ ఉన్నారు.

డిక్షనరీలు అందజేత..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల వాసవీక్లబ్ కపుల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కజ్జపు భగవాన్, రవీందర్, ముత్యాల శ్రీధర్, భాస్కర్ ఉన్నారు.

పోస్టల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి


మంథని: నిరసన తెలుపుతున్న పోస్టల్ సిబ్బంది


పెద్దపల్లిరూరల్: హెడ్ పోస్టాఫీస్ ఎదుట ధర్నా

మంథని: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పోస్టల్ సిబ్బంది బుధవారం మంథనిలో నిరసన తెలిపారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్‌సేవక్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా నిరవధిక సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పోస్టల్ సిబ్బంది వాపోయారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ పద్ధతిని రద్దు చేస్తూ అన్నిరకాల సేవింగ్స్ పథకాలను పని భారంలోకి తీసుకోవాలన్నారు. నిరసనలో ఏఐజీడీఎస్‌యూ సెక్రటరీ కుడుదుల కిష్టయ్యతో పాటు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాల్వశ్రీరాంపూర్‌లో తపాలాశాఖ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరిస్తామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తపాలాశాఖ ఉద్యోగులు రాజ్‌మహ్మద్, శ్రీనివాస్, సంతోష్, సత్తయ్య, రాజబాబు, చోటేమియా, శివ, జావీద్‌అలీ, అజయ్, ఆమని, చందు, కలీమ్ పాల్గొన్నారు.


కాల్వశ్రీరాంపూర్: సమ్మె చేస్తున్న ఉద్యోగులు

జీడీఎస్‌ల ధర్నా

పెద్దపల్లిరూరల్: తమ సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్)లు హెడ్ పోస్టాఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. కమలేశ్‌చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి శంకరయ్య డిమాండ్ చేశారు. నిరసనలో డివిజన్‌లోని పలు గ్రామాల డాక్‌సేవక్‌లు పాల్గొన్నారు.

భక్తాంజనేయస్వామి ప్రతిష్ఠాపనోత్సవాలు


కార్యక్రమంలో అర్చక బృందం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో పునర్నిర్మిస్తున్న భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాలు సాగుతున్నాయి. బుధవారం ఆహ్వాన దేవతారాధన, పుణ్యవహచనం, గర్తన్యాసం, రత్నన్యాసం, బీజన్యాసం, నిత్యహవనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విష్ణుపారాయణం, దివ్యప్రబంధ పారాయణం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠ

అప్పన్నపేటలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో పునఃప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం కోదండ రామాలయం, భక్తాంజనేయస్వామి పునఃప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, బింబప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ, కుంభప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ఠ, కార్యక్రమాలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

గణపతి మండపాలను కార్పొరేషన్ కూల్చివేస్తోంది


మండపాన్ని పరిశీలిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని శాంతినగర్, గౌతమినగర్ ప్రాంతాల్లో పదేళ్ల నుంచి గణపతి, దుర్గాదేవి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్న మండపాలను అర్ధరాత్రి అక్రమంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జేసీబీలతో కూల్చివేయడం అన్యాయమని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్ అన్నారు. ఇతర మతస్తులు వందల ఎకరాల్లో నిర్మాణాలు చేపడితే అటువైపు కూడా చూడని అధికారులు, హిందువులు ఆరాధించే గణపతి మండపాలను కూల్చడమేంటని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇలాంటి చర్యలకు పాల్పడే అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ ముష్కె సంపత్‌యాదవ్, అడిగొప్పుల రాజు, కందుల ఆకాశ్, ఎరుకల సుధీర్, కిరణ్‌కుమార్, కొరివి వెంకటేశ్, విగ్నేష్, రాజేశ్, శాంతినగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు చేస్తా'


మాట్లాడుతున్న సర్పంచ్ రమేశ్

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శి సాగర్‌రావు నియమ నిబంధనలు పాటించడం లేదని సర్పంచ్ సముద్రాల రమేశ్ ఆరోపించారు. బుధవారం ముత్తారంలోని ప్రెస్‌క్లబ్‌లో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ సమావేశాలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యదర్శి గ్రామంలోని కొందరు రాజకీయ నాయకులతో కుమ్మక్కై తమపై కక్ష్యసాధింపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీవో, ఎంపీవో, డీపీవోకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు


చెట్లకొమ్మలను తొలగిస్తున్న స్థానికులు

ముత్తారం: మండలంలోని పోతారానికి గోదావరిఖని డిపో బస్సుల రవాణాకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను బుధవారం కాంగ్రెస్ నాయకులు తొలగించారు. ఎన్నికల సమయంలో మంథని ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి గోదావరిఖని ఆర్టీసీ బస్సు వస్తోందనే క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నా చెట్లకొమ్మలను తొలిగించామని స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చెలుకల జితేందర్, కొమురయ్య, సిరారపు నరేశ్, చింతల అనిల్‌కుమార్, బత్తుల రాజయ్య, సంగెం వెంకట్రాజం, పూర్ణచందర్, సమ్మయ్య, సనత్, సునీల్, గట్టయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఈ పంచాయతీ ఆపరేటర్లు

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని పంచాయతీల్లో ఈ పంచాయతీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బంది బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావును కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పంచాయతీ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సతీశ్, చంద్రశేఖర్, కుమార్, షౌకత్ పాషా, శ్రీకాంత్, వేణు, రవీందర్, సురేశ్ తదితరులు ఉన్నారు.